ప్రజాశక్తి

మంగళవారం 8 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరులో నిరసన

నరసరావుపేటలో నిరసన

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండించాలి

పాలస్తీనా సంఘీభావ కార్యక్రమంలో వామపక్షాలు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఇజ్రాయిల్, అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ, పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమం వామపక్షాల ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సోమవారం నిర్వహించారు. గుంటూరు పాత బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ మాట్లాడగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నాచౌక్ వద్ద నిరసనలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల పాలస్తీనాకు చెందిన 10 లక్షల మంది శరణార్థులుగా మారారని వారిని సైతం అక్కడ ఉండనీయకుండా, దౌర్జన్యంగా దేశం నుండి వెళ్లగొట్టే దుశ్చర్యలకు ఇజ్రాయిల్ పాల్పడుతోందని తెలిపారు. ఏడాది కాలంగా ఇజ్రాయిల్ అక్రమంగా దాడులు చేస్తూ వేలాది మందిని పాలస్తీనీయులను దయా, జాలి లేకుండా చంపిందన్నారు. అంతర్జాతీయ యుద్ధనీతి ప్రకారం శరణార్థి శిబిరాలపై, ఆసుపత్రులపై, విద్యాలయాలపై, ప్రార్థనా మందిరాలపై దాడులు చేయకూడదని, యుద్ధ నియమాలు కూడా పాటించకుండా పాలస్తీనీయులపై దాడులకు తెగబడుతోందని విమర్శించారు. చనిపోయిన వారిలో ఎక్కువమంది పసిపిల్లలు, మహిళలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని వెనుక అమెరికా ఉంటుందని, ఇక్కడ కూడా ఇజ్రాయిల్‌కు అండగా ఉంటూ దాడులను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. చమురు నిక్షేపాలపై పెత్తనం సాగించాలన్న అమెరికా ధోరణి ఈ యుద్ధాలకు కారణం అవుతోందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వానికి ముందు భారతదేశ పాలకులందరూ ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ఖండిస్తూ పాలస్తీనాకు అండగా ఉన్నారని, మోడీ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయిల్‌ను వెనకేసుకొస్తుందని విమర్శించారు. ఇజ్రాయిల్ ప్రజలతో పాటు ప్రపంచ ప్రజలంతా యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతిని నెలకొల్పాలని కోరుకుంటున్నారని, కానీ ఇజ్రాయిల్ అందుకు సమ్మతించడం లేదని అన్నారు. ప్రజా ఉద్యమం ద్వారానే యుద్ధోన్మాదాన్ని వెనక్కి కొట్టగలమని అన్నారు. యుద్ధంలో ఇరాన్ పాత్ర చూస్తుంటే 3వ ప్రపంచ యుద్ధానికి దారి తీసే పరిస్థితులకు దారి తీసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశాలు నిర్వహించి వెంటనే యుద్ధాన్ని నిలువరించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, ప్రజాపోరు నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, సిపిఎం జిల్లా నాయకులు వై.నేతాజీ, ఇ.అప్పారావు, డి.లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసరావు, షేక్ ఖాశింషహీద్, షేక్.అబ్దుల్‌సలీం, షేక్ ఖాశింవలి, ఎస్.కార్తీక్, ఆది నికల్సన్, సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, నాయకులు హనుమంతరావు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు. నరసరావుపేటలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి, పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు నాయకులు వి.వెంకట్, యు.రంగయ్య, నాగేశ్వరావు, సుబ్బారావు, జె.వెంకటేశ్వర్లు, ఎంసిపిఐయు జిల్లా నాయకులు రెడ్ బాషా పాల్గొన్నారు.

వరదలకు నష్టపోయిన కౌలురైతుల్ని ఆదుకోవాలి

మంత్రి అచ్చన్నాయుడికు కౌలురైతు సంఘం వినతి

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణానది, బుడమేరు వరదల వల్ల నష్టపోయిన కౌలు రైతులు, సన్నచిన్నకారు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి సోమవారం గుంటూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడికి వినతిపత్రం అందజేశారు. పంట నష్టపరిహారం వాస్తవ సాగుదారులకే ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేయటం, ఆ మేరకు ఈ-క్రాప్‌లో వారి పేర్లు నమోదుకు వ్యవసాయ శాఖ ఆదేశాలు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఆచరణలో సిఎం ప్రకటన క్షేత్ర స్థాయిలో అమలు కావట్లేదన్నారు. కావున క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు ఇతర వ్యవసాయ పరికరాలను ఎన్యుమరేట్ చేసి పరిహారం ఇవ్వాలని, లంకలలో ఇసుక మేట వేసిన భూములను ఎన్యుమరేట్ చేసి, పరిహారం ఇవ్వాలని, ఇసుక మేట తొలగించుకోవటానికి ఎకరాకు 5 మంది ఉపాధి కూలీలను ఇవ్వాలని, అసైన్డ్ లంక భూములు ప్రభుత్వ పోరంబోకు గ్రామ కంఠాలు పంటలు వేసినప్పటికీ ఎన్యుమరేషన్ చేయలేదన్నారు. కావున తక్షణమే

▶ 2లో

మరో రూ.10 కోట్ల కుంభకోణం

- **ఐసిఐసిఐ బ్యాంకు నరసరావుపేట బ్రాంచిలోనూ వెలుగులోకి**
- **బయటకు చెప్పొద్దని ఖాతాదార్లును పంపిస్తున్న అధికారులు**
- **చిలకలూరిపేటలో అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపైనే ఇక్కడా ఆరోపణలు**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని ఐసిఐసిఐ బ్యాంకు.. మాట్లాడుతున్న బాధితుడు వెంకటేశ్వరరెడ్డి

ఐసిఐసిఐ బ్యాంకు చిలకలూరిపేట బ్రాంచ్ పరిధిలో ప్రజల వద్ద ఫిక్స్ డిపాజిట్ల పేరుతో రూ.కోట్లల్లో వసూలు చేసిన కుంభకోణం తరహాలోనే నరసరావుపేట బ్రాంచ్‌లోనూ సోమవారం వెలుగు చూసింది. చిలకలూరిపేటలో ప్రాథమిక అంచనాల ప్రకారమే రూ.30 కోట్లకు పైగా కుంభకోణం జరిగి ఉంటుందని అంచనా కాగా తాజాగా నరసరావుపేట బ్రాంచ్‌లో రూ.10 కోట్లకుపైగా మోసం జరిగినట్లు ఖాతాదారులు చెబుతున్నారు. చిలకలూరిపేటలో బ్రాంచి మేనేజర్‌గా పని చేసిన వ్యక్తే కుంభకోణానికి ప్పాడినట్లు ఆరోపణలు రాగా నరసరావుపేట బ్రాంచ్‌లోనూ అతని పేరే వినిపిస్తోంది.

బ్యాంకు ఉన్నతాధికారులు వచ్చి తనిఖీ చేస్తుండగా ఖాతాదారులు కొందరు వచ్చి తమ ఎఫ్‌డిఆర్‌ల గురించి అడిగారు. బాండ్లను పరిశీలించిన అధికారులు.. అవి నకిలీవని, బ్యాంకు రికార్డుల్లో నమోదు కాలేదని చెప్పడంతో

▶ 2లో

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, వెనుక వరుసలో ముసుగులో నిందితుడు

చంపింది స్నేహితుడే

- **డబ్బు విషయంలో వివాదమే కారణం**
- **హత్య కేసును ఛేదించిన పోలీసులు**

ప్రజాశక్తి-తెనాలి

అనుమానస్పద మృతి కేసును రూరల్ పోలీసులు ఛేదించారు. ఆర్థిక లావాదేవీలతో తలెత్తిన వివాదంతో స్నేహితుడే హతమార్చినట్లు తేల్చారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలను డీఎస్పీ బి.జనార్ధనరావు సోమవారం వెల్లడించారు. మండలంలోని బుర్రిపాలేనికి చెందిన పేరిశెట్టి కోటేశ్వరరావు (36) సెలబ్రిటీల వద్ద బౌన్సర్‌గా పనిచేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. పట్టణంలోని నాజరుపేటకు చెందిన అతని స్నేహితుడు షేక్ ఆదంషఫికి గతంలో కొంత నగదును అప్పుగా

▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం ప్రధాన కార్యదర్శి దీవెనరావు

ఇసుకను అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు ఉచిత ఇసుక విధానం అమలు చేసి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు కోరారు. సోమవారం డొంకరోడ్డులోని సంఘ కార్యాలయంలో జోనల్ కమిటీ ఆధ్యక్షులు ఎస్.సీతయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దీవెనరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం ప్రచార్భాటం తప్ప ఆచరణలో కనిపించట్లేదన్నారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.6వేలు ఉంటే ఇప్పుడు రూ.10వేలకు చేరిందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకూ పునరుద్ధరించలేదన్నారు. సంఘం నగర నాయకులు తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేక చిన్న చిన్న నిర్మాణదారులు పనులు చేయించలేకపోతున్నారని, దీంతో కార్మికులకు ఉపాధి దొరకట్లేదన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.సీతయ్య, పోలే విమల్‌కుమార్, ట్రెజరర్‌గా మురికిపూడి సారథిని ఎన్నుకున్నారు. సమావేశంలో ప్రేమానందం, రాజు, వాసు, వెంకటేశ్వర్లు, మరియబాబు, గాబ్రెయిల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి : అంబటి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు తెలిపారు. వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం మంగళగిరి నియోజకవర్గ ముఖ్య నేతలు విస్తృత సమావేశం జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, గుంటూరు నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ దొంతి రెడ్డి వేమారెడ్డి, పార్టీ నేత గంజి చిరంజీవి పాల్గొన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలను త్వరిత గతిన నియమించి పార్టీని మరింత పటిష్టపరిచేందుకు కషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంపై నాలుగు నెలల వ్యవధిలోని వ్యతిరేకత ప్రారంభమైందని విమర్శించారు. గుంటూరు పార్లమెంట్ అబ్జర్వర్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కష్టంలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ముందుకు సాగడం ద్వారానే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడ్డుకోగలమన్నారు. పార్టీ నేత గంజి చిరంజీవి మాట్లాడుతూ ఉత్సాహభరిత వాతావరణంలో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల పక్షాన పోరాడేందుకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ దొంతి రెడ్డి వేమారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కల వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు రజిని, జిల్లా ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజుగారు మరియు మంగళగిరి నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

వర్శిటీ ఎసిఇ యోబు కన్నుమూత

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్. యోబు సోమవారం మృతి చెందారు. గత నెల 22న యోబు ఎసిఇగా ఉద్యోగొన్నతి పొందారు. తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం యోబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్, వికాస అధ్యక్షుడు టి.అనిల్ కుమార్ కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఎస్సీ యూనియన్ అధ్యక్షుడు కే కోటేశ్వరరావు యోబుతో అనుబంధాన్ని గుర్తు చేసుకుని సంతాపం వ్యక్తం చేశారు.

ముంపు బాధితులకు రూ.25 వేల ఆర్థిక సాయం చేయాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి తాడేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

విజయవాడ బుడమేరు వరద బాధితులకు ఇచ్చిన విధంగా ప్రతి ఒక్కరికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం వేముల దుర్గారావు అధ్యక్షతన మేక అమరారెడ్డి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన వారందరికీ పారదర్శకంగా పరిహారం అందే విధంగా అధికారులు పూర్తిచేసి న్యాయం చేయాలని కోరారు. బాధితుల్లో కొంతమందికి నేటికీ రూ.పదివేల సాయం అందలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం నేటికీ పూర్తిగా అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. కొద్దిపాటి తేడాతో పాత ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే కొద్దిమేర అధికంగా ఉన్నాయని విమర్శించారు. ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ రంగానికి చేయూత నివ్వాలని, ఇసుక విధానాల్లో తెలుగు తమ్ముళ్ల జోక్యాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మతాన్ని రాజకీయాల్లోకి జోపించటం పట్ల అసంత ప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సనాతన ధర్మం గురించి మాట్లాడ్డం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డు చుట్టూ రాజకీయాల నడపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు. సరసల తాగుతున్న నూనెల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి తీసుకొస్తాం అంటున్న జెమిలి ఎన్నికలు సరికాదన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన సిపిఎం నాయకులు మేక అమరారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. 21వ తేదీ గుంటూరులో జరిగే సిపిఎం పోలిరెడ్డి బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొనె బహిరంగ సభకు తాడేపల్లి నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. నవంబర్ 10వ తేదీ సిపిఎం తాడేపల్లి పట్టణ మహాసభ మేక అమరారెడ్డి భవన్లో జరగనుందని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. పిడిఎఫ్ తరపున అభ్యర్థి పోటీలో ఉంటారని చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి. గాదే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చెత్త పన్ను రద్దు జీవోను వెంటనే విడుదల చేయాలి

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుంటూరు విజయకుమార్ తదితరులు

పాలిస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు , దురాక్రమణ దారుణమని దానిపై దాడులను వెంటనే నిలిపి వేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. సోమవారం సత్తెనపల్లి రెండవ జోన్ శాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రొంపిచర్ల పురుషోత్తం అధ్యక్షత సభలో విజయ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పట్టణంలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉన్నదని స్థానిక సంస్థలకు నిధులను మంజూరు చేసి రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెత్త పనులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఇప్పటికీ పట్టణంలో హోటల్స్ లోను అపార్ట్మెంట్స్ లోనూ చెత్త పన్ను వసూలు చేస్తున్నారని అన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే జీవో విడుదల చేయాలని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇల్లు నిర్మించుకున్న వారికి పెండింగ్ బిల్లులను వైసిపి ప్రభుత్వం ఇవ్వలేదని కానీ ఇప్పుడు వచ్చిన ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అయినా వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ముందుగా ఈ మహాసభలో ఇటీవల మరణించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మహాసభ లో శాఖ కార్యదర్శి గత మూడు సంవత్సరాల కార్యకలాపాల కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. శాఖ సభ్యులు కార్యదర్శి నివేదిక చర్చించి ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించారు. అనంతరం నూతన కార్యదర్శిగా షేక్ మస్తాన్ వలిని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పలు అంశాలను తీర్మానించారు. ఎన్టీఆర్ పార్కు నుండి మెయిన్ రోడ్డువరకు రోడ్డు విస్తరించాలని, రోడ్లు మరమ్మతులు చేయాలని, ఎన్టీఆర్ పార్కు ఎదుట స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంబించాలని, ప్రైవేటు టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సెలవులు, జీతాలు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని శాఖ మహాసభ తీర్మానించింది. సమావేశంలో సిపిఎం నాయకులు గద్దె చలమయ్య, గద్దె ఉమశ్రీ, ధరణికోట విమల, కె జగన్‌మోహన్‌రావు, దేవర వెంకటేశ్వర్లు, షేక్ మహ్మద్, గడ్డం హనుమంతరావు, కోట పుష్పరాజు, పి కోకిల వాణి తదితరులు పాల్గొన్నారు. తొలుత సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

మరో రూ.10 కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాదారులు ఖంగుతిన్నారు. తమ ఖాతాలో 2 నెలల క్రితం వరకు వడ్డీ జమైందని పట్టణానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి చెప్పగా దానిపై విచారణ చేస్తున్నామని, ఈ విషయాన్ని బయటెక్కడా చెప్పొద్దని బయటకు పంపించారు. దీంతో బాధితుడు వెంకటేశ్వరరెడ్డి ఈ విషయాన్ని మీడియాకు చెప్పారు. తమ కుటుంబ సభ్యుల పేరుతో బ్యాంకులో రూ.65 లక్షలు ఎఫ్‌డిఆర్ చేశామని, ఈ కుంభకోణంలో గతంలో ఇక్కడ మేనేజర్‌గా పని చేసిన నరేష్‌తోపాటు పలువురి బ్యాంకు సిబ్బంది పాత్రా ఉందని ఆరోపించారు. తనతోపాటు రత్న వరప్రసాద్ రూ.50 లక్షలు, పిచ్చయ్య రూ.16 లక్షలు, కె.ఎల్.రాజు రూ.8 లక్షలు, జగన్నాథం, లక్ష్మి రూ.5 లక్షల ఎఫ్‌డిఆర్‌ల డబ్బులు లేవని బ్యాంకు సిబ్బంది చెప్పినట్టు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మరోవైపు చాలా మంది ఖాతాదారులు బ్యాంకుకు వచ్చి తమ ఎఫ్‌డిఆర్‌ల గురించి వాకబు చేస్తున్నారు. బంగారం రుణాలు తీసుకున్నవారు, ఆభరణాలను లాకర్లో పెట్టుకున్న వారుపైతం తమ సొమ్ములపై వివరాలు కోరుతున్నారు. ఇది గమనించిన అధికారులు దీనిపై క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నామని, సంయమనం పాటించాలని కోరారు. బ్యాంకు వద్దకు చేరుకున్న ఒన్‌టౌన్ సిఐ వంశీకృష్ణ.. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులతో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి న్యాయం చేస్తామని చెప్పారు.

చంపింది స్నేహితుడే

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చాడు. దానిని సకాలంలో చెల్లించక పోవటంతో కోటేశ్వరరావు పలుమార్లు ఆదం షఫికి ఫోన్ చేశాడు. డబ్బులు చెల్లించలేకపోతే భార్యను తన వద్దకు పంపాలంటూ ఫోన్‌లో అసభ్యంగా దూషించాడు. ఈ నేపథ్యంలో కోటేశ్వరరావును హతమార్చాలని నిర్ణయించుకున్న ఆదంషఫి డబ్బులిస్తానని నమ్మబలికాడు. ఈనెల ఒకటిన రాత్రి బుర్రిపాలెం రోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాల సమీపంలో కలిశారు. ఇద్దరూ మద్యం సేవిస్తూ మాట్లాడుకునే క్రమంలో కోటేశ్వరరావు డబ్బుల విషయం ప్రస్తావించాడు. అదే అదనుగా భావించిన ఆదంషఫి ముందుగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చాడు. మరుసటి రోజు ఉదయం మృతదేహం కలకలం రేగటంతో మృతుని సోదరుడు స్వామి మృతదేహం తన అన్నదిగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ట్రెయినీ డీఎస్పీ ఎన్.భార్గవి మర్రివాడ విచారణ చేపట్టారు. మృతుని కాల్‌డేటా ఆధారంగా వివరాలు సేకరించారు. నిందితుడు కబేళా ప్రాంతంలో ఉన్నాడనే సమాచారంతో సోమవారం పోలీసులు వెళ్లి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సమావేశంలో రూరల్ సిఐ బి.శ్రీనివాసరావు, ఎస్ఐ సిహెచ్ ప్రతాప్, హెడ్ కానిస్టేబుల్స్ ఎ.బాలాజి, డి.రవి, వి.రవి సిబ్బంది పాల్గొన్నారు.

వరదలకు నష్టపోయిన కౌలురైతుల్ని ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ భూముల్లో ఉన్న పంట కూడా ఎన్యుమరేషన్ చేసి పరిహారం ఇవ్వాలన్నారు. వరికి రూ.25 వేలు, కంద, పసుపు మిగిలిన వాణిజ్య పంటలకు పెట్టిన పెట్టుబడిని బట్టి రూ.60 వేల నుండి రూ.లక్ష వరకూ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వరదకు గురైన ఇళ్లకు విజయవాడలో ఇచ్చినట్లు కనీసం రూ.25 వేలు రాజకీయ వివక్ష లేకుండా అందరికీ ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ కింద హామీ ఇచ్చిన రూ.20 వేలు వెంటనే రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కౌలు రైతుల రుణాలను రీషెడ్యూల్ చేసి, కొత్తగా పంట రుణాలను ఇవ్వాలని, పంటల బీమా వాస్తవ సాగుదారులకే ఇవ్వాలని, ప్రత్యామ్నాయ పంట వేసుకోవటానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని కోరారు.

100 రోజులకే అర్థమైన చంద్రబాబు పాలన తీరు

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళగిరి బైపాస్ రోడ్డులోని వైసిపి నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ పార్టీ నాయకులు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లోనే చంద్రబాబు ప్రభుత్వ పాలన ఏమిటో ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, ఆ పార్టీ అధికారంలో రావటానికి ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియ వచ్చేనెల 6వ తేదీ వరకు ఉంటుందని, మంగళగిరిలోని వైసిపి కార్యాలయంలోనూ నమోదుకు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త డి.వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాల్ స్వామిరెడ్డి, నాయకులు డి.రామకృష్ణారెడ్డి, ఎ.రాజేష్ పాల్గొన్నారు.

జ్ఞాపకశక్తిలో సత్తా చూపిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరంలోని ఏటుకూరు రోడ్డు సుర్యదేవరపేటకు చెందిన మౌనిక శ్రీ అకాడమి చెందిన నలుగురు చిన్నారులు జ్ఞాపకశక్తిపోటీలో సత్తా చూపారు. వీరిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. కోలా శివవెంకట సుక్షిత్, ఎరువ భవిష్య, కోలా కనిష్క, కోమల శ్రీవల్లి 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం పొందారు. వీరికి ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెమరీ ట్రైనర్ బోదేపూడి నాగస్వప్న, బోదేపుడి రామారావు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - మాచర్ల : గిరిజన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల మండలం అచ్చమ్మకుంటతండాలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన బాణావత్ కసినియ (20) తల్లిదండ్రులతో పాటు కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నుండి అచ్చమ్మకుంటకు వచ్చిన కసినియా ఇంట్లో ఎవరూ లేకపోవటంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కసినియా ఊర్లోకు రాగానే కనిపించిన అతిని స్నేహితుడుతో ఇంటికి వెళ్లి స్నానం చేసి వస్తాను అని చెప్పి వెళ్లి ఎంతకూ రాకపోవటంతో స్నేహితుడు ఇంటికి వెళ్లి చూడగా ఉరివేసుకొని ఉన్నాడు. దీంతో పొలం పనులకు వెళ్లిన అతని సోదరునికి సమాచారం ఇచ్చారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గల్లంతైన భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి దుగ్గిరాల

స్నేహితులతో ఈతకు వెళ్లి రేపల్లి కాల్వలో గల్లంతైన భవన నిర్మాణ కార్మికుడు షేక్ ఖాజా (28) మృతదేహం పెద్దపాలెం గ్రామ సమీపంలో గుర్తించారు. దుగ్గిరాల పోలీసుల వివరాల ప్రకారం.. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడికి చెందిన తాపీ మేస్త్రి షేక్ ఖాజా స్నేహితులతో కలిసి ఆదివారం దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు వద్ద ఈతకు వచ్చి రేపల్లె కాలువలో గల్లంతయ్యాడు. అప్పటి నుండి గాలింపు చేపట్టగా సోమవారం పెదపాలెం సమీపంలో మృతదేహం కనిపించింది. దుగ్గిరాల ఎస్సై ఎస్.వెంకట రవి కేసు నమోదు చేశారు. మృతదేహానికి మంగళగిరి ఎయిమ్స్‌లో పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబానికి అప్పగించారు.

నోటీసు

మహారాజశ్రీ నరసరావుపేట రెండవ అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ నెం.59/23

బిట్వీన్:
తడవర్తి వెంకటేశ్వరరావు
...క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషనర్
మరియు
కొత్తూరి వెంకట వరప్రసాదరావు గుప్త అండ్ ముగ్గురు
...రెస్పాండెంట్లు

టు
2వ రెస్పాండెంటు కొత్తూరి వెంకట శివకోటేశ్వరరావు గుప్త, తండ్రి వెంకట వరప్రసాదరావు గుప్త, హిందూ, వయస్సు 39 సం॥లు, వ్యాపారము, నివాసము: డోరు నెం.3-29-39/11, 3వ లైన్, కృష్ణనగర్, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పై వారికి యిందుమూలముగా తెలియజేయున దేమనగా పిటీషనరు మీ పేర 1వ రెస్పాండెంటు ది.19-09-19వ తేదీన వ్రాయించి యిచ్చిన గిఫ్ట్ దస్తావేజును రద్దు చేసి పిటీషన్ షెడ్యూలు ఆస్థి పై పిటీషనర్‌కు బాకీని రాబట్టుకొనులాగున హక్కు కలుగజేయమని మరియు 1వ రెస్పాండెంట్‌ను ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయమని కోరుచూ పై క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా పిటీషన్‌లో మీ నోటీసు నిమిత్తము ది.1-11-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కనుక వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేక ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్‌పై తగు తీర్మానము జరుగునని మీరు తెలుసుకోగలరు.

//శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో ఈ ప్రకటన జారీచేయడమైనది//

వాయిదా:1-11-2024
నరసరావుపేట,
తేది:05-10-24 **సం॥.డి.బాపయ్య చౌదరి,**
క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషనర్ తరపున న్యాయవాది.

దావా సమను

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్.నెం.247/2020 మరియు ఐ.ఎ.నెం.576/2020

బిట్వీన్:
1.పచ్చవ వెంగయ్య
2.పచ్చవ అరుణకుమారి ...వాదులు
మరియు
గంగినేని వెంకటరావు ...ప్రతివాది

టు
గంగినేని వెంకటరావు (ప్రతివాది), తండ్రి పెద్ద బ్రహ్మానాయుడు, హిందూ, వయస్సు 47 సం॥లు, వ్యాపారము, నివాసము: ప్లాట్ నెం.504, శ్రీసాయి హోం, 6వ లైన్, విజయపురి కాలనీ, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు టౌన్ అండ్ మండలం, గుంటూరు జిల్లా.

మీరు వాదులపేర ది.20-1-2017వ తేదీన వ్రాయించి యిచ్చిన స్థిరాస్థి స్వాధీన విక్రయ అగ్రిమెంటు ప్రకారం శేషించిన క్రయ ప్రతిఫలం తీసుకొని సరియైన విక్రయదస్తావేజు వ్రాయించి ఇవ్వమని వాదులు కోరిననూ మీరు కలసి రానందున సరియైన విక్రయ దస్తావేజు వ్రాయించి యిచ్చు నిమిత్తము పై కోర్టులో పైనెంబరున దావా చేసి దావాతోపాటు దావా షెడ్యూలు ఆస్థి అనుభవమునకు మీరు మీ అనూయులు అడ్డు ఆటంకములు కలుగజేయకుండా వుండు నిమిత్తము ఐ.ఎ.576/20 నెంబరున టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యుండినందున దావాలో దావా సమను నిమిత్తము మరియు ఐ.ఏ.576/20లో నోటీసు నిమిత్తము ది.14-10-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కనుక వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేక ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావాలోను మరియు ఐ.ఏ.576/20లో తగు తీర్మానము జరుగునని మీరు తెలుసుకోగలరు.

//శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో ఈ ప్రకటన జారీచేయడమైనది//

వాయిదా:14-10-2024
సత్తెనపల్లి,
తేది:05-10-2024 **సం॥డి.బాపయ్య చౌదరి,**
వాదుల తరపున న్యాయవాది.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

EA No. 145/2023, EP No. 124/2021, OS No. 77/2019

1. Sri SatyaSai Infra Projects, Narasarao pet rep by its Managing Partner, Gajavalli Adinarayana and 12 others
.... Petitioners / Claments
1. Kamma Narasimha Rao & another
.... Respondents

To, R2 : Maddi Srinivasa Rao S/o Venkata Narasimham, D.No. 14-11-170/A, Vinukonda Road, House No. 19-1-65/A, Near Telephone Exchange, Raja vari kota, Narasarao pet Town, Palnadu District.

పై నెంబరు ఇ.పి.లో EA No. 145/2023 (Claim petition) and EA No. 146/2023 (Stay petition) దాఖలు చేసుకొని సదరు రెండు ఇ.ఎ.లో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 21-10-2024కి వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు 2 పిటీషన్లు మీ యొక్క పరోక్షమందు తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)

ఇట్లు
బి.అనిల్‌కుమార్
పిటీషనర్ల తరపు అడ్వకేటు,
నరసరావుపేట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 1853/2024/ఇ1 **ది. 07-10-2024**
నిట్ నెం.23/జే.టి.ఓ./2024-25

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ- ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 04 **అంచనా వ్యయము : రూ.43.48 లక్షలు**

1) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.08-10-2024 ఉదయం గం॥ 11-00 ని.ల నుండి
2) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది : ది.15-10-2024 ఉదయం గం॥ 11-00 ని.ల వరకు
3) ప్రైస్‌బిడ్ తెరుచు తేది : ది.15-10-2024 మధ్యాహ్నం గం॥ 02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ- ప్రొక్యూర్‌మెంట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూగలరు.

కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్):: సత్తెనపల్లి

ఇ.పి.నెం.12/2022, ఓ.యస్.నెం.157/2017

బిట్వీన్:
పారా బాలశౌరి ...డిక్రీ హోల్డర్
మరియు
పిల్లి వేళంగిని రాజు ...జడ్జిమెంట్ డెటార్

టు
పిల్లి వేళంగిని రాజు, తండ్రి మరియన్న, డోర్ నెం.10-266, విజ్ఞానపురం, ఫిరంగిపురం గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో జడ్జిమెంట్ డెటార్ అయిన నీకు అనేక మార్లు ఆర్డర్ 21, రూల్ 54 సిపిసి నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోరు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపర్చమని ఆర్డర్ వేసి యున్నందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపర్చడమైనది. పై నెంబరు గల పిటీషన్‌లో మీ హాజరు కొరకు ది.21-10-2024 వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥10-30లకు పై కోర్టు వారు ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షంగా పై పిటీషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా తేది:21-10-2024

సత్తెనపల్లి

ఎం.వి.సుబ్బారెడ్డి,
అడ్వకేట్, సత్తెనపల్లి,
సెల్ నెం.9849185766

IN THE COURT OF PRL. JUNIOR CIVIL JUDGE COURT, TENALI
O.S. NO. 405/2021

Between :
Prattipati Sajjana Rao .... Plaintiff
Vs
Thodeti Kishore Kumar ... D1
Thodeti Anil Kumar D2
To,
Thodeti Anil Kumar -D2
S/o Late Subba Rao,
D.No. 20-12-22, Chinaravuru, Tenali
ప్రస్తుత నివాసం : Texas, USA.

అనే మీరు పై దావాలో D2 గా ఉన్నారు. పై దావాలో ప్రతివాది-2 అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు ఎన్నిసార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది. 18-10-2024కు వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది : 18-10-2024

పి.ఎస్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రత్నా టాకీస్ సెంటర్, తెనాలి.

దావా సమను

(సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 అండ్ 5)

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 19/2023

దుబ్బా రామచంద్రారెడ్డి ...... వాది
వర్సెస్
కంచర్ల విజయ భాస్కర్ మరియు వగైరాలు
..... ప్రతివాదులు

టు,
2వ ప్రతివాది
సి.ఎం.ఉమామహేశ్వరి, వయసు: 59 సం॥
భర్త: కె.హరినాథ్, హిందూ,
నివాసం: అపార్ట్‌మెంట్, 3వ అంతస్తు,
అప్పారావు మెస్ ఎదురు, 10వ మెయిన్ రోడ్డు
అరండల్ పేట, గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం, అనగా దావా ప్లయింట్ షెడ్యూలు ఆస్తులను పార్టిషన్ నిమిత్తం మీ మీద పై కోర్టులో పై నెంబరున దావా దాఖలు చేసి ఉన్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత, ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 21-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-10-2024
మార్కాపురం **జక్కిరెడ్డి.వి.మనోహర్‌రెడ్డి**
అడ్వకేట్, నంద్యాల,
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం
సెల్ : 9440510490.

మహారాజశ్రీ గౌరవనీయులైన 4వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A. 47/2023 in OS 750/2014

బిట్వీన్
చల్లా చినసైదులు ... పిటీషనరు/వాది
వర్సెస్
మహంకాళి వెంకటేశ్వర్లు ...రెస్పాండెంట్ / ప్రతివాది

టు
మహంకాళి వెంకటేశ్వర్లు, తండ్రి అప్పయ్య, 66 సం॥లు, డోర్ నెం. 18-42-67, 3వ లైను, సంగడిగుంట, గుంటూరు పోస్టు

పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని కోరుచూ, పిటీషను దాఖలు చేసి మీకు కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ, తీసుకోకుండా కాలయాపన చేసినందున, శ్రీ కోర్టువారు మీ హాజరుకు ది. 16-10-2024న వాయిదా వేసినారు. కనుక మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా : 16-10-2024

రాగిడి కాంతారావు,
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు.
సెల్ : 80081 41549

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం: 546/2023
ఇన్
ఓ.ఎస్.నెం: 19/2023

దుబ్బా రామచంద్రారెడ్డి .... పిటీషనర్
వర్సెస్
కంచర్ల విజయభాస్కర్ మరియు వగైరాలు
... రెస్పాండెంట్లు

టు,
2వ రెస్పాండెంట్
సి.ఎం.ఉమామహేశ్వరి, వయసు: 59 సం॥
భర్త: కె.హరినాథ్, హిందూ,
నివాసం : అపార్ట్‌మెంట్, 3వ అంతస్తు,
అప్పారావు మెస్ ఎదురు, 10వ మెయిన్ రోడ్డు,
అరండల్ పేట, గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది/పిటీషనరు దావా ప్లయింట్ షెడ్యూలు ఆస్తులను పార్టిషన్ నిమిత్తం దాఖలు చేసి, దావాలో ఐ.ఎ. నెం: 546/2023 నెంబరున షెడ్యూలు ఆస్తులను పరాధీనం చేయకుండా ఉండేలాగున Ad-Interium Injunction కోరుతూ పిటీషన్ మీ మీద పై నెంబరున, పై కోర్టులో దాఖలు చేసి ఉన్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత, ఈ పేపరు నోటీసు ద్వారా నీకు తెలియ జేయునది ఏమనగా 21-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు పిటీషన్‌ను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-10-2024
మార్కాపురం **జక్కిరెడ్డి.వి.మనోహర్‌రెడ్డి**
అడ్వకేట్, నంద్యాల,
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం
సెల్ : 9440510490.

PUBLIC NOTICE

Notice regarding lost of UK GOVERNMENT BIOMETRIC RESIDENCY PERMIT CARD NO3434-2793-0950-0064.

I JONNALAGADDA LAKSHMI MANEESHA D/o JONNALAGADDA VENKATESWARA RAO resident of Raghuram Nagar, Sattenapalli, Palnadu District lost my BRP Card issued by UK Government while shopping in local Taluka centre in Sattenapalli on 5th October,2024. If any person/s finds it, requested to return the same to below mentioned address will be rewarded accordingly.

JONNALAGADDA LAKSHMI MANEESHA
D/o JONNALAGADDA VENKATESWARA RAO.
Raghuram Nagar, Sattenapalli.
Palnadu District. Cell : 9963929969

బహిరంగ ప్రకటన

పల్నాడుజిల్లా, సత్తెనపల్లి పట్టణం, రఘురాంనగర్ కాపురస్తురాలు జొన్నలగడ్డ లక్ష్మీ మనీషాకు చెందిన UK ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ బయోమెట్రిక్ రెసిడెన్సీ పర్మిట్‌కార్డు పోయినది. కార్డు రిఫరెన్స్ నెంబరు 3434-2793-0950-0064 పోయినది. 05-10-2024 తేదీన ఇంటినుండి షాపింగ్‌కు వెళ్తుండగా సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో బయోమెట్రిక్ రెసిడెన్సీ పర్మిట్ కార్డు పోయినది. దొరికిన వారుఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
జొన్నలగడ్డ మనీషా,
తండ్రి వెంకటేశ్వరరావు,
సత్తెనపల్లి. సెల్ నెం. 9963929969

ఒరిజినల్ స్టాంపులు పోయినవి

మాడుగుల సుందరరావు సన్నాఫ్ అచ్చయ్య, పాలపర్రు గ్రామం, పెదనందిపాడు మండలం, గుంటూరుజిల్లా. వీరికి పెదనందిపాడు జిరాయితీలో వున్న సర్వే నెం. 317-3ఎ కు చెందిన 0.85 సెంట్లు భూమికి సంబంధించిన 1564/2005 నంబర్ గల ఒరిజినల్ స్టాంపులు 01-09-2024 నాడు పాలపర్రు నుండి పెదనందిపాడుకు జిరాక్స్‌లు తీయించుకొను నిమిత్తం వచ్చుచుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎంత వెదికినా కనపడలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ ఫోన్ నెంబర్ 9121383419కు తెలియపరచ గలరు.

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ప్రకాశంజిల్లా, అద్దంకి

OS No: 91/2020

బిట్వీన్
పూసపాటి అశ్రితప్రియ, D/o శ్రీనివాసరెడ్డి
వయస్సు 17సం.లు, మైనరు, తల్లి గార్డియన్
పూసపాటి రజని @ మేకల రజని
W/o శ్రీనివాసరెడ్డి ... వాది
మరియు
1) పూసపాటి పట్టాభిరామిరెడ్డి (డైడ్)
2) పూసపాటి శ్రీనివాసరెడ్డి S/o పట్టాభిరామిరెడ్డి
3) మారెడ్డి లక్ష్మి, W/o నారాయణ రెడ్డి,
Door No.69-3-82, రెడ్ల బజారు సంగడిగుంట
డా.రాజశేఖర రెడ్డి విగ్రహం దగ్గర, గుంటూరు సిటి, గుంటూరు జిల్లా.
4) వెన్న మాధవి W/o జగన్ మోహన రెడ్డి
Employee in MPDO Office, Tenali,
Guntur District ...ప్రతివాదులు

పై తెలుపబడిన దావా యందు వాది పలుమార్లు ప్రతివాదులైన 2,3 మరియు 4 ప్రతివాదులకు దావా సమన్లు శ్రీకోర్టువారి ద్వారా పంపియున్ననూ జారీకానందున పేపరు ప్రకటన ద్వారా నోటీసు తెలియపర్చుటకు శ్రీ కోర్టువారు అనుమతించిన దరిమిల ఈ ప్రకటన చేయడైమనది. కావున పై తెలుపబడిన 2,3 మరియు 4 ప్రతివాదులు ఈ ప్రకటనను నోటీసుగా భావించి తేదీ : 06-11-2024 ఉ.10.30 ని.లకు శ్రీయుత కోర్టువారి సమక్ష మందు స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలవయును లేనిచో పరోక్షముగా తీర్మాణింపబడుదురు.

// శ్రీ కోర్టువారి అనుమతితో //

అద్దంకి
తేది 27-09-2024 **ఇట్లు**
పిట్టల లక్ష్మయ్య బి.కాం., బి.యల్,
అడ్వకేట్, ఒంగోలు, అద్దంకి
సెల్ : 9848835099

నెలలు తరబడి వైద్యులు లేకుండా ఆస్పత్రి

ప్రజాశక్తి పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని కమ్యూనిటీ ఆసుపత్రిలో ఎనస్తీషియా, గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్లను వెంటనే నియమించాలని రైతుసంఘం కోరింది. ఈ మేరకు గ్రామస్తులు తహశీల్దార్ దానియేలుకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి డి.శేషారావు మాట్లాడుతూ స్థానిక ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ 11 నెలల 20 రోజుల నుంచి, జనరల్ సర్జన్ డాక్టర్ 7 నెలల నుంచి, ఎనస్తీషియన్ నాలుగు నెలల నుండి లేరని వివరించారు. తాళ్లూరు, అత్తలూరు, మందపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి రోగులను సర్జరీ కోసం ఇక్కడికి సిఫార్సు చేసేవారని, ఇప్పుడు వారంతా దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. కొత్త భవనంలో వసతులు ఏర్పాటు చేసి వినియోగములోనికి తేవాలన్నారు. ఎం.మస్తాన్‌నావు, పి.ఖాసింఖాన్, ఎం.నాగేశ్వరరావు, వి.నరేంద్ర, బి.శివకోటేశ్వరరావు పాల్గొన్నారు.

లింకు రోడ్లు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సిపిఎం మాదల ఒకటవ శాఖ మహాసభను సోమవారం జరిగింది. తొలుత జెండాను సీనియర్ సభ్యులు రావిపాటి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, భూయాజమానితో సంబంధం లేకుండా కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు రుణాలు ఇవ్వాలని, మాదల నుండి దూళ్లిపాళ్ల, యన్నాదేవి లింక్ రోడ్లు వేయాలని, మధ్యలో కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా పఠాన్ సైదాఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, మండల కార్యదర్శి జి.బాలకృష్ణ, నాయకులు ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య పాల్గొన్నారు.

ఇంటర్ లింకింగ్ లైన్ ప్రారంభం

ప్రజాశక్తి- మాచర్ల : పట్టణంలోని రింగ్‌రోడ్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రూ.53.41 లక్షలతో నిర్మించిన ఇంటర్‌లింకింగ్ లైన్‌ను ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ డాక్టర్ పి.విజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. 33 కెవీ ఎన్ఎస్ డ్యాం ఫీడర్‌కు అధిక లోడ్ తగ్గుతుందని, కొప్పునూరు, ద్వారకాపూరి, తాళ్లపల్లి, ఎన్ఎస్ డ్యాం సబ్‌స్టేషన్ల పరిధిలోని వోల్టేజ్ సమస్యలు, సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని చెప్పా పట్టణంలోని పాత మాచర్ల, రైట్ కెనాల్, ఎజె మడక, గన్నవరం సబ్ స్టేషన్‌లోని వినియోగదారులకు కూడా ఈ సమస్యలు తగ్గుతాయన్నారు. ఇన్‌ఛార్జి డీఈ రాంభట్లు, ఏడీఈ ఎ.రామయ్య, ఎ.కోటేశ్వరరావు, లైన్‌ఇన్‌స్పెక్టర్ మంత్రూ నాయక్ పాల్గొన్నారు.

దాడి చేసిన బార్ యజమానులకు పోలీసుల వత్తాసు

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 104 ఫిర్యాదులు - సత్వర పరిష్కారానికి ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చే ప్రతీ ఫిర్యాదూ పరిష్కారం కావాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టర్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 104 వినతులను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ స్వీకరించారు. సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో అర్జీదారులు వస్తుంటారని, వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

బతుకుదెరువు కోసం వికలాంగురాలు వినతి

తండ్రికి మెదడు సంబంధిత వ్యాధి వచ్చిందని, ఎక్కువ రోజులు బతకడని వైద్యులు చెప్పారని, తల్లి మోకాళ్ల నొప్పులతో ఏ పనీ చేయలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో కుటుంబ పోషణ భారంగా ఉందని మండల కేంద్రమైన నకరికల్లు ఎస్సీ కాలనీకి చెందిన వికలాంగురాలు పర్సా మల్లీశ్వరి ఆవేదనకు గురయ్యారు. పదో తరగతి చదివిన తనకు ఏదైనా ఆధారం చూపించి ఆదుకోవాలని వేడుకున్నారు. ఇప్పటికే అనేక మార్లు స్పందనలో విన్నవించానని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

యువకుల్ని పట్టించిన వారికి రివార్డు ప్రకటించిన జీవనజ్యోతి బార్ యాజమాన్యం

అధికార పార్టీ నాయకుల అండదండలతో నరసరావుపేట పట్టణంలో గాంధీ జయంతి రోజునా బార్‌ను నిర్వహిస్తున్న జీవనజ్యోతి బార్ యజమానులపై చర్యలు తీసుకోవాలని పిడిఎం నాయకులు డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు మాట్లాడుతూ మద్యం సేవించేందుకు వచ్చిన యువకులను జీవనజ్యోతి బార్ యజమానులు చితకబాదారని, బాధితులు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బార్ యాజమాన్యానికే పోలీసులు వత్తాసు పలికి బాధితుల్ని అరెస్ట్ చేశారని చెప్పారు. బార్ యజమానులు అనిల్, కిషోర్‌కు భయపడి కొందరు యువకులు పరారీలో ఉన్నారని, యువకుల ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టి పట్టిస్తే బహుమతులు అందజేస్తామని వారు ప్రకటించారని తెలిపారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, జి.రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు బి.శ్రీనివాసరావు, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, గిరిజన సంఘం నాయకులు కోటా నాయక్ పాల్గొన్నారు.

కబ్జా దారులకు అండగా రెవెన్యూ అధికారులు

వారసత్వంగా అనుభవిస్తున్న భూమిని కబ్జాదారుల పేరిట వెబ్‌ల్యాండ్‌లో రెవెన్యూ అధికారులే నమోదు చేశారని మాచవరం మండలం పిల్లుట్లకు చెందిన అన్నపురెడ్డి నర్సిరెడ్డి ఫిర్యాదు చేశారు. తన ఎకరా పొలాన్ని తన తమ్ముడికి 2007లో విక్రయించగా అప్పటి నుండి సాగు చేసుకుంటున్నాడని, ఇటీవల అనారోగ్యంతో తమ్ముడు మృతి చెందగా అతని భార్య సాగు చేసుకుంటున్నారని చెప్పారు. ఆ భూమిపై కన్నేసిన అదే గ్రామానికి గుర్రం లచ్చిరెడ్డి తన పేరిట వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయించుకున్నారని, దీనిపై విచారణ జరిపి తమ్ముడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

కమిషనర్‌కు కార్మికుల సత్కారం.. సమస్యలపై విన్నపం..

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డి.వేణుబాబును సిఐటియు నాయకులు, పారిశుధ్య కార్మికులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె సందర్భంగా కొన్ని ఒప్పందాలు జరిగాయని, వాటిని అమలు చేయాలని కోరారు. కోవిడ్ సమయంలో పారిశుధ్య విభాగంలో తాత్కాలికంగా తీసుకున్న కార్మికులకు గత 10 నెలల నుండి వేతనాలు రావటం లేదని, వెంటనే ఇప్పించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే కార్మికులకు యూనిఫాం, చెప్పులు, గ్లౌజులు అందిస్తామన్నారు. విజయవాడ వరద ముంపు ప్రాంతాలకు ఇక్కడ నుంచి వెళ్లి సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అందించే నూతన వస్త్రాలను త్వరలోనే అందిస్తామని తెలిపారు. కోవిడ్ సమయంలో తీసుకున్న కార్మికులకు వేతనం ప్రభుత్వం నుండి రావటం లేదని, ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బి.మహేష్, వి.వెంకట్రావ్, కె.రమణ, విజయ్, అనసూయ పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ డీఈగా శేషచలపతిరావు

ప్రజాశక్తి - మాచర్ల

పంచాయతీరాజ్ సబ్ డివిజన్ మాచర్ల డీఈగా శేషచలపతిరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పంచాయితీరాజ్ శాఖ డీఈ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి నుంచి బదిలీపై మాచర్లకు వచ్చినట్లు చెప్పారు. స్థానిక నాయకులతో కలసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. డీఈని పలువురు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపి పాలనలో ఇబ్బంది పడ్డవారు చెప్పండి

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపేందుకు ప్రతివారం ఒక మండలంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు చెప్పారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇంటి స్థలాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్, రీసర్వేలో తప్పులు, హద్దు రాళ్లు తొలగించడం, అధిక ధరకు ఎరువుల విక్రయం, రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు లేవకపోవడం వంటి అంశాలపై అర్జీలు వచ్చాయి. గృహ రుణాల బకాయిలు చెల్లించాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పైప్‌లైన్లు వేయాలని, జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌లో ఆక్రమణలు తొలగించాలని, యడ్లపాడు బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు నిలపడంతోపాటు సర్వీసుల సంఖ్య పెంచాలని, గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్లను నియమించాలని పలువురు కోరారు. అనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణం, 3 మండలాలు ఉన్నాయని, నెలకోసారి గ్రీవెన్స్ సెల్‌కు తానే హాజరవుతానని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరైనా వైసిపి అరాచకాలకు, అధికారదాహానికి ఇబ్బంది పడి ఉంటే చెప్పొచ్చన్నారు. ఉన్నతస్థాయిలో పరిష్కారం కావాల్సిన వాటిని ప్రభుత్వ ఆదేశాలు వచ్చాక పరిష్కరిస్తామని, స్థానిక అంశాలను మాత్రం సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సర్వే గానీ కొలతల్లో మార్పులు గానీ ఆన్‌లైన్‌లో ఎక్కించడం గానీ శ్మశానాల స్థలాలు గానీ ఇంటి స్థలాలు గానీ ఎక్కడైనా ప్రభుత్వ భూములు సమస్యలు ఉంటే వెంటనే తహసీల్దార్ పరిష్కారం చేస్తారన్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను భాష్యం ప్రవీణ్ స్వీకరించారు. ప్రతినెలా ప్రతి మండలంలో జరిగే ప్రజాదర్బార్‌లో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములై ఆయా ప్రాంతాల అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఎంపిడిఒ పార్వతి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంపిపి ఎం.హనుమంతరావు యాదవ్, మాజీ జెడ్‌పిటిసి జానీ బి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన అమరావతిలో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు బి.సూరిబాబు వినతిపత్రం ఇచ్చారు. మురుగునీరు సిసి రోడ్లపైకి వస్తోందని, దీనివల్ల దుర్వాసనతోపాటు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని చెప్పారు. రోడ్లు, డ్రెయినేజీ కాల్వలపై అడ్డుగా వేసిన సామగ్రిని తొలగించాలని కోరారు.

తాడేపల్లిలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు ప్రజాగ్రహం

ప్రజాశక్తి - తాడేపల్లి

అమెరికా అండదండలతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన దాడులను నిలుపుదల చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. సోమవారం సాయంత్రం తాడేపల్లి బోస్ బొమ్మ సెంటర్లో పాలస్తీ నాకు సంఘీభావంగా సభ నిర్వహించారు. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు చిన్నపిల్లలతో సహా సామాన్య పౌరులను హత్యలకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తలదాచుకున్న శరణార్థ శిబిరాలపై. ఆసుపత్రులపై దాడులు చేయటం సరైనది కాదన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలు పక్కనపెట్టి అమెరికా దన్నుతో నిస్సిగ్గుగా దాడులకు పాల్పటాన్ని ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలని కోరారు. తన దగ్గరున్న ఆయుధాలను అమ్ముకోవడానికి అమెరికా యుద్ధ ప్రయత్నాలను ఎగ దోస్తుందని మండి పడ్డారు. తన లాభాల కోసం అమెరికా ప్రపంచ పోలీస్ బాస్ పెత్తనాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి బోస్ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు శాంతిని కోరుతూ ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు. కార్యదర్శివర్గ సభ్యులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, గాదె సుబ్బారెడ్డి, నాయకులు వేముల దుర్గారావు, కె మేరీ. డి విజయ్ బాబు. కె బాబురావు. ఎల్ సత్యం. గంజి శ్రీనివాసరావు. జి అంజిరెడ్డి. ఎన్ దుర్గారావు. వి శాస్త్రి. పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : పాలిస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని కోరుతూ పాలిస్తీనాకు ప్రజలకు మద్దతు తెలియజేస్తూ దేశవ్యాప్తంగా వామపక్షాలు పిలుపు మేరకు సోమవారం మంగళగిరిలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సభ, అనంతరం ర్యాలీగా పాత బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా సిపిఎం కార్యాలయంలో జరిగిన సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నాయకులు ఏ ప్రభాకర్లు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి సోమవారంతో సంవత్సరం గడుస్తుందని , ఈ యుద్ధం ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నదని తెలిపారు. ఇజ్రాయల్ దురాక్రమణ కు అడుగు అడుగునా వత్తాసు పలుకుతూ అమెరికా నిలుస్తుంది అని తెలిపారు. యుద్ధంలో 42,000 మంది మృతి చెందారని అన్నారు. వెంటనే యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం చలపతిరావు, ఎస్ గణేష్, సిఐటియు నాయకులు షేక్ జానీ భాష, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : ఇశ్రాయేల్ దేశం పాలస్తీనాపై యుద్ధాన్ని ఆపేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు గ్రంథాలయం సెంటర్ లో నిరసన తెలిపారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణకు స్వస్తి పలకాలన్నారు. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయిల్ సైన్యం వైదొలగాలని ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానానికి కట్టుబడాలని చెప్పారు. ఇజ్రాయిల్ పాలస్తీనీయూలపై యుద్ధం ప్రారంభించి నేటికి సంవత్సరం పూర్తి కావచ్చిందని,ఇప్పటికి 85,000 మంది పాలస్తీనీయులను అమెరికా,బ్రిటన్ వత్తాసుతో ఇజ్రాయిల్ సైన్యం చంపేసిందని అన్నారు.ప్రపంచ శాంతికి ముప్పు కలిగిస్తున్న ఇశ్రాయేల్ కు భారత ప్రభుత్వం ఆయుధ సరఫరా నిలిపివేయాలని ఎం రవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె ఈశ్వరరావు, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు పేరం బాబురావు, షేక్ జానీ,చింతల భాస్కర రావు, జెట్టి నరేంద్ర,బేతు రాజు,సిపిఐ నాయకులు గుర్రంకొండ సత్యానందం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ప్రపంచ శాంతికి ముప్పు కలిగిస్తున్న, ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకించాలని, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం, అమరజీవి కామ్రేడ్ కే వి పూర్ణచంద్ర విగ్రహం వద్ద సిపిఎం శ్రేణులు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం తాడేపల్లి మండల నాయకులు నల్లపు కిషోర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివశంకరరావు మాట్లాడుతూ పాలస్తీనా లెబనాన్ పైన అతి కర్కసంగా ఇజ్రాయిల్ దాడులు చేయడం దుర్మార్గమన్నారు. సంవత్సర కాలం క్రితం ఆధిపత్య పోరు కోసం వేలాది మందిని పొట్టన పెట్టుకున్న, ఇజ్రాయిల్ సైన్యం దురాగతాలను ప్రపంచవ్యాప్తంగా అందరు ఖండిస్తున్నారని ఆయన అన్నారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి, అగ్రరాజ్యం అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండిస్తున్నారని ఆయన అన్నారు. ముస్లిం నాయకులు మహమ్మద్ సలీం మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఐక్యమత్యంగా మెలగాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పల్లె కృష్ణ, సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి గుడిసె శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు గుంపెన వెంకటేశ్వరరావు, వడ్డేశ్వరం కోటేశ్వరరావు, షేక్ అసిన్, గుడిసె పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: పాలిస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని కోరుతూ పాలిస్తీనాకు మద్దతు తెలుపుతూ దేశవ్యాప్తంగా సిపిఎం పిలుపు మేరకు సోమవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు మాట్లాడుతూ గాజా పై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి సంవత్సరం గడుస్తుందని , ఈ యుద్ధం ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నదని తెలిపారు. వెంటనే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంపని రామారావు, చుక్కా యానాదులు, మర్రి లక్ష్మి, నల్లమోతు రాజేంద్ర, పాటిబండ్ల సాంబశివరావు, పర్చూరు శివ కోటేశ్వరరావు, నరసింహ, వీరయ్య, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో నిరసన

వడ్డేశ్వరంలో

పెదనందిపాడులో

అనుమతించిన ప్లాన్ ప్రకారమే భవనాలు నిర్మించాలి

ప్రజాశక్తి-గుంటూరు : నూతనంగా నిర్మించే బహుళ అంతస్తు భవనాలకు సంబంధించి రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్లపై నిర్మాణాలు చేయకుండా పర్యవేక్షించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం సోమవారం కమిషనర్ కోదండరామయ్యనగర్, గోరంట్ల, పెద్దపలక లూరు రోడ్డు, కాకాని రోడ్డు, ఆర్టీసి కాలనీ తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, సెట్‌బ్యాక్, రోడ్డుల కొలతలు, ర్యాంప్‌లు, డ్రైన్లపై ఆక్రమణలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజి లైన్‌ని మేజర్ డ్రైన్‌కి అనుసంధానం చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయబోమని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. ఆర్టీసి కాలనిలో డ్రైన్ ని ఆక్రమించి నిర్మించిన ర్యాంప్‌లను గమనించి సంబందిత ప్లానింగ్ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని స్పష్టం చేశారు.ప్రధానంగా సెట్‌బ్యాక్ పోర్షన్‌లో ఏవిధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. ర్యాంప్ లు రోడ్ మీద వరకు రాకూడదని, గ్రీనరీకి కేటాయించిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ డి.రాంబాబు, టిపిఎస్‌లు లక్ష్మణస్వామి, సువర్ణకుమార్, రసూల్ పాల్గొన్నారు.

భవనం కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

ప్రజాశక్తి-చేబ్రోలు : చేబ్రోలు మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, కొత్తరెడ్డిపాలెం వరద ముంపునకు గురైన బాధితులకు పరిహారం అందించాలని, ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,పంట కాల్వల్లో గుర్రపుడెక్కను తొలగించి, పూడిక తీయాలని, కోతుల వలన ప్రజలకు కలుగుతున్న ఇబ్బందిని తొలగించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని సిపిఎం చేబ్రోలు శాఖ తీర్మానించింది. ఆదివారం చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంలో చేబ్రోలు శాఖ మహాసభ నిర్వహి ంచారు. సభలో ముందుగా ఇటీవల మృతి చెందిన సిపిఎం నేత సీతారాం ఏచూరి, తదితరులకు నివాళు లర్పించారు. మహా సభనుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీణారాయణ ప్రసంగించారు. అనంతరం శాఖా కార్యదర్శిగా పల్లా ఆదిశేషును ఎన్నుకున్నారు. మహాసభలో నాయకులు వసంత కుమారి, పూజల చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండ పైభాగాన డైవర్షన్ ఛానల్ నిర్మించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలో 1వ వార్డులోని సిపిఎం కార్యాలయంలో సోమవారం కుప్పం నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన శాఖ మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. కొండ రాళ్ల జారకుండా పై భాగాన డైవర్షన్ ఛానల్ నిర్మించాలని, అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని, ఇళ్ల లేని పేదలకు స్థలాలు కేటాయించి, ఇళ్ల కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం వార్డు శాఖా కార్యదర్శిగా వివి జవహర్‌లాల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, కె నాగేశ్వరరావు, వీసం వెంకటేశ్వరావు, ఎస్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఘంటసాల శ్రీనివాసరావు

ఉద్యోగులు పట్టభద్ర ఓటర్లుగా నమోదుకండి

ప్రజాశక్తి-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పట్టభద్ర ఓటర్లుగా నమోదు కావాలని ఎన్జీజీవో సంఘ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం ఎన్‌జిఒ హోంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 మార్చి, ఏప్రిల్ గుంటూరు- కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని, కావున అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఉద్యోగుల కుటుంబాల్లోని పట్టభద్రులను కూడా ఓటర్లుగా చేర్చాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకూ ఓటరుగా నమోదు కావటానికి అవకాశం ఉందన్నారు. ఎన్‌జిజిఒ హోంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎన్జిజీవో సంఘ కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటరెడ్డి, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, నగర అధ్యక్షులు ఎస్.పి.ఎస్ సూరి, కార్యదర్శి కళ్యాణ్ కుమార్, విజయ్ బాబు, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ కె.లక్ష్మీరమ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ వితరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పసుమర్రులో శ్రీమద్ది కామయ్య జెడ్‌పి హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం వారు రూ.17వేలా 500 విలువ కలిగిన పోర్టబుల్ మైక్ సెట్‌ను ఆ పాఠశాలకు ఉచితంగా సోమవారం అందజేశారు. అంతేకాకుండా విద్యార్థులచే ఆంగ్ల చేతిరాత మెరుగు పరచు కొనుటకు లుసిడా హ్యాండ్ రైటింగ్ సంబంధించిన 300 పుస్తక ములు కొనుగోలు కోసం రూ.14వేలు నగదును పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు గద్దె హరిబాబు హెచ్‌ఎం వై.హనుమంతరావుకి అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ కోట సుదర్శనరావు, వైస్ ఛైర్మన్ షేక్ గౌసియా, ఉపాధ్యాయులు శివకుమార్, అప్పారావు, పద్మావతి, శంకర్రావు, అనసూయ, యాసిన్, ఆశాలత, ఉమాదేవి, శివకుమారి, వెంకటేశ్వర్లు, ఖాదర్ మస్తాన్, ఏసన్న నాయక్, రాజేంద్ర కుమార్, వెంకయ్య బాబు, లక్ష్మీలు పాల్గొన్నారు.

ఆరోగ్య విస్తరణాధికారికి సన్మానం

ప్రజాశక్తి - క్రోసూరు

వైద్య ఆరోగ్య శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి 35వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్‌ను క్రోసూరు పిహెచ్‌సి సిబ్బంది శాలువా కప్పి బొకేతో ఘనంగా సన్మానించారు. మొదటగా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు సిరి చందన, మహమ్మద్ సాద్, ధనుష్‌లు శాంసన్‌కు శాలువా, బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ధనుష్ మహమ్మద్ షాద్ సిరి చందన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు, ఆరోగ్యపరివేక్షకురాలు అమర జ్యోతి, స్టాఫ్ నర్స్ లు అంజమ్మ, వీరయ్య , ఫార్మసిస్ట్ ఫాతిమా బేగం, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఆహారమే ఆరోగ్యానికి ఔషధం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆహారానికి ఎంతో రుచి కరంగాను, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవిగా ఉంటాయని ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారిణి కె.అమల కుమారి అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆమె పరిశీలించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఆమె కోరారు.

వైభవంగా రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ట

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని శ్రీసీతారామాలయం రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోస్తవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోలాసుబ్బారెడ్డి ధర్మపత్ని నాగమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు రూ.కోటి వెచ్చించి సీతారామాలయానికి రాజగోపుర శిఖర కలశాన్ని ఏర్పాటు చేశారు. గోపుర ప్రారంభ వేడుకలను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 9వ తేదీ వేదమూర్తులు వట్టిపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు కోలా వసంతకుమార్‌రెడ్డి, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి సత్యనారాయణ, సత్తిబాబు, నిమ్మగడ్డ వెంకటేశ్వరావు, రంగారావు, అమర్ కుమార్, నరసింహమూర్తి, సిహెచ్ నాగిరెడ్డి, నాగరాజు, శివకృష్ణ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్పందన ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారమార్గం చూపాలని అదనపు ఎస్‌పి జెవి.సంతోష్ ఆదేశించారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు 73 ఫిర్యాదులు అందాయన్నారు.

అత్త వేధింపులపై కోడలు ఫిర్యాదు

అనారోగ్యంతో భర్త మృతి చెందాడు. అప్పటికే ఏడాది వయసు ఉన్న కుమార్తె ఉన్న నేపథ్యంలో తమ సంరక్షణ చూసుకుంటానని చెప్పిన ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన అత్త పానుగంటి లక్ష్మీ తనను సారాయి దుకాణంలో పని చేయాలని, తన చిన్న కుమారుడితో సన్నిహితంగా ఉండాలని వేధింపులకు పాల్పడడంతో పుట్టింటికి వచ్చానని పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా కొన్ని రోజులు సమయం ఇస్తే రూ.ఐదు లక్షలు ఇస్తానని చెప్పి నెలలు గడుస్తున్నా న్యాయం చేయకుండా చేతనైంది చేసుకోవాలని బెదిరిస్తున్నారని రెంటచింతలకు చెందిన సుమతి కుమార్తెతో వచ్చి న్యాయం చేయాలని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

ఫైనాన్స్ కంపెనీపై బాధితురాలు ఫిర్యాదు

చోళ మండలం ఫైనాన్స్ కంపెనీ ద్వారా కొంత నగదు చెల్లించి రెండేళ్ల కిందట జెసిబి కొనుగోలు చేశామని, ఇటీవల సక్రమంగా పనులు లేక రెండు కిస్తీలు చెల్లించలేక పోవడంతో ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు జెసిబి తీసుకుపోయారని, కొన్ని రోజులకు పెండింగ్ ఉన్న కిస్తీలు

చెల్లించి జెసిబి ఇవ్వాలని అడిగితే డబ్బులు మొత్తం చెల్లించాలని చెప్పడంతో బయట అధిక వడ్డీకి అప్పు తెచ్చి బ్యాంక్ ద్వారా చెల్లించామని అయినా జెసిబి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని చోళ మండలం ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులపై మాచర్ల పట్టణానికి చెందిన దార్ల శ్రీలక్ష్మీ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

అల్లుడు అప్పు చేసి చనిపోతే నాపై దౌర్జన్యం

గుంటూరులో నివాసం ఉంటూ కుటుంబ ఖర్చులు నిమిత్తం తన అల్లుడు సమీప బంధువు కాసింశెట్టి అలివేలమ్మ వద్ద రూ.50 వేలు అప్పు చేశాడని అనంతరం అనారోగ్యంతో అల్లుడు మృతి చెందడంతో ఉన్న ఆస్తులు అమ్మి కుమార్తె అప్పుల వాళ్లకు వడ్డీలు చెల్లించలేనని తన పరిస్థితి వివరించి అసలు చెల్లించిందని అయితే వడ్డీ చెల్లించాలని అలివేలమ్మ కొడుకు, కుమార్తె ఆమె బంధువులు దౌర్జన్యం చేస్తున్నారని దీనిపై క్రోసూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని క్రోసూరు మండలం అన్నాబాద్‌కు చెందిన కాసింశెట్టి కోటమ్మ ఫిర్యాదు చేశారు.

పొలం కబ్జాపై ఫిర్యాదు

వారసత్వముగా అనుభవిస్తున్న భూమిపై కన్నేసిన బీసపోగు రామకోటయ్య, రాంబాబులపై చర్యలు తీసుకోవాలని ఈపూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన సాధుపాటి నాగ శ్రీను ఫిర్యాదు చేశారు. తమ కుటుంబం తరతరాలుగా అనుభవిస్తున్న 1.90 సెంట్ల భూమికి పక్కనే 70 సెండ్ల పొలం కలిగిన రామకోటయ్య రాంబాబులు తనకు చెందిన 1 ఎకరా పొలం కాజేసేందుకు పన్నాగం పన్నారని సాగుకు ఉపక్రమించిన సందర్భంలో మారణాయుధాలతో దాడికి పాల్పడగా పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నానని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని నాగ శ్రీను వేడుకున్నారు.

ఫీజు రాయితీ ఇస్తామని రూ.4.50 లక్షలు కాజేశారు

ఆదాయపన్నులో రాయితీ కోసం దేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజుల్లో కొంత తమ సంస్థ చెల్లిస్తుందని చెప్పగా కుమారుడు అనుదీప్ అమెరికాలో ఎంఎస్ చేసేందుకు వెళుతున్న క్రమంలో రూ.50వేలు ఫీజు రాయితీ ఇప్పిస్తామని తెలంగాణ రాష్ట్రం జిల్లా కేంద్రం ఖమ్మంకు చెందిన గోపుసాని హరిచందన్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఎం.ప్రవీణ్ కుమార్‌కు ఏడాదిన్నర క్రితం రూ.4.5 లక్షలు చెల్లించామని, ఫీజు చెల్లించక పోవడంతో అప్పుచేసి కళాశాల ఫీజు చెల్లించానని డబ్బులు ఇవ్వాలని హరి చందన్, ప్రవీణ్ కుమార్‌లను అడుగుతుంటే దౌర్జన్యం చేస్తున్నారని, వినుకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని విచారణ జరిపి న్యాయం చేయాలని వినుకొండ మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన కొల్లి వీరాంజనేయులు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

పొలానికి దారివ్వడం లేదని ఫిర్యాదు

15 ఏళ్ల కిందట కొనుగోలు చేసిన 5.50 ఎకరాల పొలంలో మిర్చి, పత్తి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నానని, పొలంలోకి వెళ్లేందుకు మరో రైతు పొలం నుండి వెళ్లాల్సి ఉందని, ఈ ఏడాది మే నెలలో పొలం దున్నేందుకు వెళుతున్న ట్రాక్టర్‌ను అడ్డుకొని మా పొలం గుండా వెళ్లడానికి వీల్లేదంటూ శంకర్ నాయక్, కుమార్ నాయక్ ముళ్ల కంచె వేశారని బొల్లాపల్లి మండలం గండిగనములకు చెందిన భుక్యా నాయక్ ఫిర్యాదు చేశారు. ఈ చర్యతో తన పొలాన్ని బీడుగా ఉంచాల్సి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. పొలాన్ని బ్యాంకులో తనఖా పెట్టి అప్పు తెచ్చుకున్నానని, తన సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

ఇసుక సరఫరాలో లోపాలను సరిదిద్దుతాం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇసుక విధానంలో ఉన్న లోపాలు సరిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లో సోమవారం భవన నిర్మాణ కార్మికులతో ఎమ్మెల్యే స్వయంగా కలిసి మాట్లాడారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఇసుక సరఫరా కాకపోవడం, అధిక ధరలకు అమ్మడం వలన పనులు లేక పస్తులు ఉంటున్నామని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా కలెకర్లు, పోలీస్ డిపార్టమెంట్, మైనింగ్, రెవెన్యూ జిల్లా అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తున్నారన్నారు. వరదలతో ఇసుక నదులు నుండి బైటకు రావటంలో సమస్యలు వచ్చాయని, ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్న వారికి అందుబాటులో అవసరమైన మేరకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కార్మికుల సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం మంచి చర్యలు అమలు చేస్తుందన్నారు.

డిప్యూటీ తహశీల్దారుగా మురళీ

ప్రజాశక్తి - వినుకొండ

మండలం డిప్యూటీ తహశీల్దారుగా మురళీ ఉద్యోగ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఈయన గతంలో ఇక్కడే ఆర్‌ఐగా, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఈయనను కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వీక్ ఉత్సవాలను ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇస్రో బృందం ఏర్పాటు చేసిన పానల్స్‌ను జిల్లా ఎస్‌పితో కలిసి ఎమ్మెల్యే అవిష్కరించారు.

విత్తన బంతులు నాటిన కమిషనర్

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణ రహదారుల సౌందర్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ డివైడర్లపై విత్తన పంతులు(స్పీడ్ బాల్స్) నాటే కార్యక్రమం సోమవారం చేపట్టారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డు, కారంపూడి రోడ్డు, మార్కాపురం రోడ్లలో డివైడర్లపై మొక్కల మధ్య ఖాళీ పదేశాల్లో స్వీట్ బాల్స్ నాటారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో దోమల ప్రబలకుండా నివారించేందుకు పట్టణంలోని నీటి నిలువలు ఉన్న ఆయా ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ సోమవారం పరిశీలించారు. ఇళ్ళ ముందు తొట్లల్లో నీటిని నిల్వ ఉంచరాదని ప్రజలకు సూచించారు.దోమల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.

అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్వాడీ సెంటర్ల నిర్వహణలో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని, సిఫార్సులు లేకుండా అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించాలని ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడి ఉమారాణికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్ల నిర్వహణలో సమస్యలున్నాయన్నారు. ఉద్యోగోన్నతి పొందాలంటే ఎమ్మెల్యేల సిఫార్సులు అడగడం శోచనీయమన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం బలుసుపాడు 2, ఓసి సెంటర్ ఖమ్మంపాడు 1, హుస్సేనగరం ఎస్సి 1, 2, ఓసి సెంటర్ 1లలో రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. వంట చేసేవారిని రానీవ్వకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. వెంటనే అంగన్‌వాడి సెంటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి పట్టణంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. పలువురు వైద్యులు న్యాయవాదులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.

రైతు, ప్రజాసమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సిపిఎం తెనాలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. సోమవారం స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, సబ్ కలెక్టర్ సంజనా సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబు ప్రసాద్ అనేక సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. పట్టణంలో పలుచోట్ల రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని, 28వ వార్డులో వర్షాలు పెడితే రోడ్లు ముంపునకు గురైపోతున్నాయని తెలిపారు. రక్షిత మంచినీటి పైప్ లైన్ లీకేజీ ఉందని, ఆ నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. ఆయా సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. స్పందించిన కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్నను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్‌వలి, భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి: కృష్ణానది వరదలు, భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. సోమవారం స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, సబ్ కలెక్టర్ సంజన సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై సాంబిరెడ్డి వివరించారు. కొల్లిపర మండలం అన్నవరపు లంక, బొమ్మువాని పాలెం గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతులు, డ్వాక్రా మహిళలకు, రైతు మిత్ర గ్రూపుల వారికి రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే తెనాలి నియోజకవర్గంలో 2023లో ఖరీఫ్, రబీ సీజన్లో వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి భూయజమానితో సంబంధం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట నష్టపరిహారం అందించాలని కోరారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు తెచ్చిన జీవో 22ను రద్దు చేయాలని కోరారు. లంక గ్రామాలలో భారీ వర్షాల కారణంగా 150 విద్యుత్ మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని, ఇంతవరకు అధికారులు వాటి అంచనాలు వేయలేదన్నారు. తాజాగా ప్రభుత్వం చెల్లించిన ఇన్‌పుట్ సబ్సిడీ నేలపాడు ప్రాంతంలో కొందరు రైతులకు జమ కాలేదన్నారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో పసుపు పంటను కోల్పోయిన రైతాంగానికి పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించి రెండు నెలలు దాటిందన్నారు. తక్షణమే పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల వరదలు వర్షాలకు నష్టపోయిన రైతులకు వరికి ఎకరానికి రూ.25 వేలు, పసుపు, కంద, తమలపాకులు వంటి వాణిజ్య పంటలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పరిహారం అందించాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో లంక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అధికారులకు సర్పంచ్ సన్మానం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల బదిలీపై దుగ్గిరాల వచ్చిన పంచాయతీరాజ్ అధికారులను గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషిబాయ్, బాణావత్ వెంకటేశ్వర నాయక్‌లు సోమవారం సన్మానించారు. మండలపరిషత్‌కార్యాలయంలో ఎంపిడిఓ అడిగోప్పల శ్రీనివాసరావును, ఇఓ పిఆర్‌డి కావూరిని, అధికారి చంద్రమోహన్‌ను, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వివేకనందను పుష్పగుచ్చం ఇచ్చి, దుశ్శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ లక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

షటింగ్ బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తెనాలిరూరల్

కర్నూలులో సోమవారం ముగిసిన 7వ ఎపి ఇంటర్ డిస్ట్రిక్ట్ షటింగ్ బాల్ చాంపియన్షిప్ పోటీల్లో శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బాలికల విభాగంలో 9వ తరగతి బాలికలు ఆకురాతి నవ్య, ధనాల తనుశ్రీ, పెనుమూడి బ్యూలా, బత్తిన నాగహారిక, సంపతి జ్యోత్స్న ప్రియ అలాగే జూనియర్ బాలుర విభాగంలో పదో తరగతి విద్యార్థులు షేక్ బుజ్జి, షేక్ మహమ్మద్ ఇలియాజ్, దాసరి షణ్ముఖ శివ, ముప్వా శివశంకర్, కొమరగిరి శివయ్య పోటీల్లో పాల్గొని పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ మౌలాబీ తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

నూతన భవనంలోకి సిజిజిబి బ్రాంచ్

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని గోదావరి చైతన్య గ్రామీణబ్యాంకు దుగ్గిరాల బ్రాంచ్‌ను పాత భవనం నుండి మెయిన్ రోడ్డులో ఉన్న కొత్త భవనానికి సోమవారం మార్చారు. ఆ బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో స్థాపించిన ఈ బ్రాంచ్ రూ.120 కోట్ల వ్యాపారంతో రూ.22 కోట్లు అడ్వాన్సులు, రూ.38 కోట్లు డిపాజిట్లు కలిగి ఉందన్నారు. డెల్టా ప్రాంతాల్లో ఎనిమిది జిల్లాలలో సెప్టెంబర్ 30 నాటికి రూ.24 వేల కోట్ల వ్యాపారంతో, రూ.13500 కోట్ల రుణాలు, రూ.1100 కోట్ల డిపాజిట్లు కలిగి రీజనల్ రూరల్ బ్యాంకులలో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, పిఅండ్‌బిహెచ్‌ఓడి ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ హెచ్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఇంట్లో నగదు చోరీ

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపరలో భారీ నగదు చోరీ ఘటన సోమవారం వెలుగు చూసింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంటి తాళం పగలగొట్టి కబోర్డులో ఉన్న తాళంతో బీరువా తెరిచి అందులో ఉన్న నగదు దోచుకెళ్ళారు ఎస్ఐ పి.కోటేశ్వరరావు వివరాల మేరకు.. కొల్లిపర గ్రామానికి చెందిన గుదిబండి రామిరెడ్డి కుటుంబ సభ్యులతో శనివారం హైదరాబాద్ బంధువుల ఇంటికి వెళ్లి సోమవారం ఉదయం తిరిగి వచ్చారు. చూస్తే ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో దాచుకున్న రూ.లక్ష కనిపించకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా సోమవారం ఆ ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ జెవి.నారాయణ, ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ బోగి కోటేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కాగ్గా శ్రీనివాసరావు, జూట్రు ఏడుకొండలు, కల్వకొల్లు గోపి బాబు, కోటేశ్వరరావు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గండికోట అచ్చయ్య, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, బాలమోహన్, బత్తులశంకర్ నాయుడు పాల్గొన్నారు.

వర్సిటీలో 'వైల్డ్‌లైఫ్' వారోత్సవం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎపిబయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో వైల్డ్ లైఫ్ వారోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు వైల్డ్ లైఫ్‌పై అవగాహన కల్పించారు. బయోడైవర్సిటీ వైల్డ్ లైఫ్‌పై వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎపి బయోడైవర్సిటీ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ కృష్ణమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

బుడతడు.. ఈ బాలుడు ఉత్తమ నటుడు..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థి దశలో తరగతి గదులలో విద్యాబుద్ధులు నేర్చుకుంటూ, ప్రతిభా పాటవాలు కనపరుస్తున్న 11 సంవత్సరాల బాలుడికి ఉత్తమ బాలనటుడుగా అవార్డు వరించింది. ఏకంగా సినీనటుడు అజయ్‌ఘోష్ చేతులారా అవార్డులు అందుకున్నాడు. దీంతో ఆ కుటుంబంలో చెప్పలేని ఆనందం వెల్లువిరిసింది. చదువుతోపాటు, ఆటపాటలలో ఆడి పాడే ఈ బుడతడు తన తండ్రి అడుగుజాడలలో నడుస్తూ, ఉత్తమ బాలనటుడుగా పేరు తెచ్చుకున్నాడు. ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గ్రామానికి చెందిన బళ్ల అశోక్ కుమారుడు బళ్ల మోక్షిత్ సాయి విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన 'వినదగునెవ్వరు చెప్పిన' అనే తెలుగు షార్ట్‌ఫిలిమ్ పోటీలో పాల్గొన్నాడు. మంచి నటన ప్రదర్శించినందుకు మోక్షిత్‌సాయి, ప్రముఖ సినీనటులు అజయ్‌ఘోష్ చేతులారా బాలనటుడి అవార్డు అందుకున్నాడు. దీన్ని తిలకించిన ప్రేక్షకుల మనసును గెలుచుకున్నాడు. మోక్షిత్ సాయి తండ్రి బల్ల అశోక్ వృత్తిరిత్యా ఫొటోగ్రాఫర్. అనేక షార్ట్‌ఫిలిమ్ తీస్తూ తన కుమారుడికి నటనలో ఓనమాలు దిద్దుతున్నాడు. తెలుగు సినిమా నటుడు అజయ్ ఘోష్ చేతుల మీదుగా అందుకోవడం మరచిపోని మధుర జ్ఞాపకంగా ఉందని తల్లిదండ్రులు అశోక్, శ్రీలక్ష్మి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నటులు అజయ్‌ఘోష్ నుండి అవార్డు తీసుకుంటున్న మోక్షిత్ సాయి

కౌలురైతు సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి - తాడికొండ

విజయవాడలో మంగళవారం జరుగు కౌలు రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం తాడికొండ మండల నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు బాణావత్మా భద్రయ్య మాట్లాడుతూ వరదల వల్ల పంటనష్టపోయిన రైతులందరూ విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోజి,కౌలు రైతులు,రైతులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ఎంపిపి అధ్యక్షతన శిక్షణా తరగతులు సోమవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిపాలన, స్వంత వనరుల అభివృద్ధి, ఆదాయ వృద్ధి, శానిటేషన్, తాగునీరు తదితర అంశాలపై తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పంచాయతీ రాజ్ అధికారి షేక్‌ఖాజా, నడింపాలెం పంచాయతీ కార్యదర్శి మూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి కల్పనకు 'నైపుణ్య గణన'

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగ కల్పన లక్ష్యంగా గ్రామ సచివాలయ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. ఎంపిడిఓ శిల్పా కానూరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'నైపుణ్య గణన' సర్వే మంగళగిరి, రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలంలోనూ చేపట్టారన్నారు. దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.

జిల్లాలో ఇసుక కొరత లేదు

దళారులను నమ్మి అధిక ధరలకు కొనుగోలు చేయెుద్దు : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి - తెనాలి

జిల్లాలో ఇసుక కొరత లేదని, వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తున్న దళారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేసి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చెప్పారు. స్థానిక రామకృష్ణకవి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో పాల్గొనేందుకు వచ్చిన ఆమె ఇసుక సరఫరా పై మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తాడేపల్లి, తాళ్లాయపాలెం రీచ్‌లలో ఇసుక అందు బాటులో ఉందన్నారు. త్వరలో తాళ్లాయపాలెం రీచ్ మూసి వేయనున్న నేపథ్యంలో మరో మూడు ప్రాంతాలలో ఈనెల 16 నుంచి ఇసుక లభ్యంకానుందన్నారు. కొల్లిపర మండలం బొమ్మువానిపాలెంలో రెండు, మున్నంగిలో ఒకటి, తాడేపల్లి మండలం గుండిమెడలో ఒక రీచ్ అందుబాటులోకి రానున్నాయి అన్నారు. ఈ రీచ్ లలో మాన్యువల్‌గా తవ్వకాలకు అనుమతి ఉందన్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. 16 నుంచి అందుబాటులోకి రానున్న పై రీచ్‌ల ద్వారా 2,92,245 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. డిమాండ్ పరిశీలిస్తే నెలకు 90,000 మెట్రిక్ టన్నులు అవసరమని, ఆ ప్రకారం ప్రస్తుత ఇసుక లభ్యత మూడు నెలలకు సరిపోతుందన్నారు. ప్రభుత్వం లబ్ధి దారుకు ఉచితంగా ఇసుకను అంది స్తుందని, ఎలాంటి నగదును వసూలు చేయటం లేదన్నారు. అయితే ఇసుక తవ్వకానికి, రవాణా చార్జీలు, జీఎస్టీ వంటి రుసుము మాత్రమే వినియోగదారులు చెల్లించాల్సి ఉందన్నారు. ఆన్లైన్లో సాండ్ మేనేజ్మెంట్ పోర్టల్‌లో ఇసుకను నమోదు చేసుకోవచ్చన్నారు. కొందరు దళారులు ఇసుకను వ్యాపారంగా మార్చే ఆలోచనలో ఉన్నారని, ఫలితంగా వారిని ఆశ్రయించిన వారికి ఇసుక కొనుగోలు భారంగానే ఉంటుందన్నారు. దళారుల పై చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. ఇసుకకు సంబ ంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా టోల్ ఫ్రీ నంబర్ 0863 02234201 సంప్ర దించవచ్చునన్నారు. ఇసుక లభ్యతపై ఎలాంటి అపోహలకు తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-గుంటూరు

పిహెచ్‌డి పట్టా అందచేస్తున్న వీసీ, తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ విభా గానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వేల్పుల నాగిరెడ్డికి విజ్ఞాన్ యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. సోమ వారం డాక్టరేట్ ధ్రువీకరణ పత్రాలను వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ నాగిరెడ్డికి అందజేశారు. నాగిరెడ్డి 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ నోవెల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ సెగ్మెంటేషన్ ఆఫ్ బ్రెస్ట్ టూమర్స్ బై యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈయనకు విజ్ఞాన్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ పి.సుబ్బారావు గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డికి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

స్మారక పురస్కారాలతో సత్కరిస్తున్న నిర్వాహకులు

అట్టహాసంగా ప్రారంభమైన వీణ అవార్డ్స్ జాతీయ స్థాయి నాటకోత్సవాలు

తొలిరోజు రంగస్థల నటుల శతజయంతి సదస్సు, స్మారక పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలి

శ్రీ కృష్ణరాయబారం నాటకంలో సన్నివేశం

వీణ అవార్డ్స్ జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక, నాటిక పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. పట్టణానికి చెందిన కళల కాణాచి, విజయ వాడకు చెందిన వేదగంగోత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన నాటకోత్సవాల తొలిరోజున రంగస్థల ప్రముఖుల శతజయంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ప్రముఖ రంగస్థల నటులు డివిఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన సదస్సులో 'రంస్థల రారాజు వల్లూరి వెంకట్రామయ్య చౌదరి' ప్రముఖ రంగస్థల రచయిత కందిమళ్ళ పాంబశివరావు మాట్లాడారు. మాయలఫకీరు పాత్రలో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి వల్లూరి వెంకట్రామయ్య చౌదరి అని కొనియాడారు. రంగజీవి కన్నెగంటి నాసరయ్య అంశంపై రంగస్థల విశ్లేషకులు అంబటి మురళీకృష్ణ, శతాధిక నాటక కర్త కొడాలి గోపాలరావు అంశంపై రంగస్థల విశ్లేషకులు వేల్పుల బుచ్చిబాబు, అమరకవి బెల్లంకొండ రామదాసు అంశంపై ప్రముఖ రచయిత దాక్టర్ రెంటాల జయదేవ ప్రసంగించారు. అనంతరం వెంకట్రామయ్య చౌదరి స్మారక పురస్కారాన్ని రంగస్థల పౌరాణిక నటులు అచంట బాలాజినాయుడుకు, కన్నెగంటి నాసరయ్య పురస్కారాన్ని రంగస్థల రచయిత జరుగుల రామారావుకు, కొడాలి గోపాలరావు స్మారక పురస్కారాన్ని రంగస్థల రచయిత వల్లూరి శివప్రసాద్‌కు, బెల్లంకొండ రామదాసు స్మారక పురస్కారాన్ని రంగస్థల రచయిత జమ్మలమడక శశిమోహన్‌కు అందించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన దుర్గాభవాని నాట్యమండలి వారు శ్రీకృష్ణ రామభారం పౌరాణిక నాటకంలో పాన్పు సన్నివేశాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కళల కాణాచి సంస్థ అధ్యక్షులు బుర్రా సాయిమాధవ్, చెరుకుమల్లి సింగారావు, గోపరాజు విజయ్, పలువురు రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

- తెనాలిలో వివిధ ప్రాంతాల నుంచి 100కు పైగా అర్జీలు

- నెల రోజుల్లో పరిష్కరిస్తామన్న జిల్లా కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి తెనాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(టిఆర్ఎస్)లో స్వీకరించిన అర్జీలను ఆన్లైన్లో పొందుపరిచి, నెల రోజుల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చెప్పారు. ప్రతి రెండు వారాలకు ఒక మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు సోమవారం స్థానిక రామకృష్ణకవి కళాక్షేత్రంలో పిజిఆర్ఎస్ నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి 100కు పైగా అర్జీలు సమర్పించారు. గత నెల వరకు పింఛన్ చెల్లించి, ఈనెల నిలిపివేశారని, అదేమని ప్రశ్నిస్తే అధికారుల నుంచి సమాధానం లేదని పెదకాకాని మండలం నంబూరుకి చెందిన వృద్ధుడు ఫిర్యాదు చేశాడు. తెనాలి రూరల్ గ్రామం నందివెలుగు కు చెందిన కోటేశ్వరరావు తన భూమి ఆక్రమణకు గురైందని, ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందన లేదని వివరించారు. పట్టణానికి చెందిన మరో యువకుడు ఆన్లైన్ లో ఆధార్ అప్‌డేట్ అంటూ ఫోన్ చేసి ఓటిపి చెప్పించుకుని బ్యాంకులో నగదును కాజేసారని, అప్పుగా తీసుకున్న సొమ్మును చెల్లించకుండా వేధిం పులకు గురి చేస్తున్నారంటూ చినరావూరుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు మునిసిపల్, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ, వృద్ధుల పింఛన్లు వంటి సమస్యలపై అర్జీలు దాఖలయ్యాయి అన్నారు. గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పిన కొన్ని అర్జీలను కూడా పునః పరిశీలిస్తామని, పిజిఆర్ఎస్‌లో దాఖలైన అర్జీలను సంబంధిత శాఖలకు పంపి నెల రోజుల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఆన్లైన్ మోసాలపై దాదాపు 12 అర్జీలు దాఖలయ్యాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదు చేయాలంటే వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, దానిని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రాలలో రెండు వారాలకి ఒకసారి పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, కమిషనర్ బి శేషన్న, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంటూరులో కలెక్టర్ గ్రీవెన్స్‌కు 160 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్

ప్రజల నుండి అందే ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్‌డిఓ శ్రీనివాసరావు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 160 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులు రీఓపెన్ కాకుండా అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం సదరు ఫిర్యాదు దారుడికి సమాచారం అందించాలన్నారు. నిర్ణీత గడువులోపు ఫిర్యాదులు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ విజయ లక్ష్మి , పంచాయతీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద నష్ట పరిహారం ఇవ్వాలి

ఇటీవల సంభవించిన అధిక వర్షాలు, వరదల వల్ల పంట నష్ట పోయిన తమకు పరిహారం అందలేదని, తమకు పరిహారం అందించాలని కోరుతూ పొన్నూరు మండలం, బ్రాహ్మణకోడూరుకు చెందిన దేవరపల్లి దావీదు, పలికే బాబురావు అర్జీ అందజేశారు. గ్రామంలో రాజకీయ కారణాలతో కొందరికే పరిహారం దక్కిందని, కొందరికి దక్కలేదని తెలిపారు. తమ పేర్లు కూడా నమోదు చేయలేదన్నారు.

26 ఎకరాలు వరి వేశానని దావీదు, 22 ఎకరాలు వరి సాగు చేశానని బాబురావు తెలిపారు. పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని ఒక్క రూపాయి కూడా దక్కలేదన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

జిజిహెచ్ ప్రాంతంలో తొలగించిన వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాం చూపాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో బాధితులు స్పందనలో అర్జీ అందచేశారు. 30 సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమపై శుభ్రత పేరుతో జిజిహెచ్ సూపరింటెండెంట్ షాపులు తొలగిస్తున్నారన్నారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా తొలగించారన్నారు. ఫలితంగా 120 కుటుంబాల ప్రజలు రోడ్డున పడ్డామన్నారు. కక్షపూరితంగా సూపరింటెండెంట్ బండ్లు ధ్వంసం చేశారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ ధూపాటి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 34 ఫిర్యాదులు

అర్జీలు స్వీకరిస్తున్న జిఎంసి అడిషనల్ కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఇంచార్జి) డి.శ్రీనివాస్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 34 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 5, అకౌంట్స్ విభాగం 1, ఉపా సెల్ కి సంబందించి 1 ఫిర్యాదు అందాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ రవి, మేనేజర్ ప్రసాద్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు, ఆర్ఓలు , యస్.యస్ లు, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో పిఎంజె జ్యూవెల్స్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఎంజె జ్యూవెల్స్ స్టోర్‌ను సోమవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరులో ఎలైట్ జ్యూవెలరీ స్టోర్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పిఎంజె జ్యూవెల్స్ ఎప్పటి లాగే తమ కస్టమర్లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించాలని ఆకాంక్షించారు. గుంటూరు కష్టమర్లకు ఈ స్టోర్ నచ్చుతుందని అన్నారు. పిఎంజె జ్యూవెల్స్ ఎపి స్టేట్ హెడ్ హైదర్ అలీ మాట్లాడుతూ అద్భుతమైన సాంస్కృతిక, సాంప్రదాయ వారసత్వంతో ఎపిలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో గుంటూరు ప్రధానమైనదన్నారు. గుంటూరులో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను ప్రజలు వినియోగించుకోవాలిన కోరారు. తాము అందించే సరికొత్త డిజైన్‌లు కస్టమర్లు బాగా ఇష్టపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఎంజె జ్యూవెల్స్ క్లస్టర్ మేనేజర్ కందకూరి అరందకుమార్, గుంటూరు స్టోర్ మేనేజర్ మహేష్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

నూతన స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి తదితరులు